ముఖ్యమంత్రికి రాఖీ కట్టిన ఆంక్షారెడ్డి

- అభినందించిన సీఎం రేవంత్ రెడ్డి

మన తెలంగాణ/గజ్వేల్ : రాఖీ సౌర్ణమి పర్వదినాన్ని పురస్కరించుకొని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు తూంకుంట ఆంక్షారెడ్డి జూబ్లీహిల్స్‌లోని నివాసానికి వెళ్లి మర్యాదపూర్వకంగా కలిసి రాఖీ కట్టి పండుగ శుభాకాంక్షలు తెలిపారు. సోదరభావానికి ప్రతీకగా నిలిచే రాఖీ పండుగ రోజున ముఖ్యమంత్రిని కలిసి రాఖీ కట్టడం ప్రత్యేకంగా నిలిచింది. ఈ సందర్భంగా ఆంక్షారెడ్డిని సిఎం అభినందించారు.

టిప్పర్ బీభత్సం

బైక్‌ను ఢీకొట్టడంతో చికిత్స పొందుతూ వ్యక్తి మృతి

మన తెలంగాణ /తూప్రాన్: తూప్రాన్ మండలం యావాపూర్ గ్రామ శివారులోని ఐకెపి సెంటర్ వద్ద ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. వర్గల్ మండలం నాచారం గ్రామానికి చెందిన కట్టే వెంకటేశం (56) ఆగస్టు 20వ తేదీన తూప్రాన్ లో మీసేవ పని నిమిత్తం వచ్చి తిరిగి ఇంటికి బైక్ పై వెళ్తున్నాడు. యావాపూర్ శివారులోకి రాగానే అతివేగంగా వస్తున్న టిప్పర్ బైక్ ను బలంగా ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో కట్టే వెంకటేశంకు కుడి దవడకు, కుడి కాలుకు, తలకు తీవ్ర గాయాలయ్యాయి. వెంటనే తూప్రాన్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా, పరిస్థితి విషమంగా ఉండటంతో సుచిత్రలోని ప్రైవేట్ ఆసుపత్రికి, అక్కడి నుండి గాంధీ ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతూ శుక్రవారం తెల్లవారుజామున వెంకటేశం మృతి చెందాడు. మృతుని కుమారుడు కట్టే హర్షవర్ధన్ ఫిర్యాదు మేరకు తూప్రాన్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ గంగరాజు తెలిపారు.

విధులు విస్మరించిన డాక్టర్‌కు మెమో జారీ

మన తెలంగాణ /జహీరాబాద్: జహీరాబాద్ ప్రాంతీయ ఆసుపత్రిలో ఆగస్టు 27న వైద్య సేవలు, పోస్ట్‌మార్టం నిర్వహణపై ప్రచురితమైన వార్తలకు సంబంధించి ఆసుపత్రి మెడికల్ సూపరింటెండెంట్ స్పందిస్తూ ప్రకటన విడుదల చేశారు. ఆ రోజు ఉదయం 9 నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు డాక్టర్ వసీమొద్దీన్, మధ్యాహ్నం 2 నుండి రాత్రి 9 గంటల వరకు డాక్టర్ శశీధర్ కుమార్, రాత్రి 9 నుండి మరుసటి రోజు ఉదయం 9 గంటల వరకు డాక్టర్ సుమన్ ప్రవీణ్ డ్యూటీలో ఉన్నారు. అలాగే గైనకాలజీ విభాగంలో డాక్టర్ సుష్మ రాత్రి 9 గంటల నుండి విధులు నిర్వహించగా, ఉదయం డ్యూటీ చేయాల్సిన అనస్థీషియా డాక్టర్ భావన హాజరు కాకపోవడంతో ఆమెకు వివరణ కోరుతూ అధికారులు మెమో జారీ చేశారు. ఆసుపత్రిలో ప్రైవేట్ డాక్టర్లు ఎవరూ విధులు నిర్వహించడం లేదని, అలాగే రాత్రి 10:30 గంటలకు పంచనామా కాపీ అందగానే పోస్ట్‌మార్టం పూర్తి చేసి శవాన్ని బంధువులకు అప్పగించామని స్పష్టం చేశారు. ఈ అంశాలపై జిల్లా కోఆర్డినేటర్ డాక్టర్ శ్రీధర్ మరియు ఉన్నతాధికారులు విచారణ జరిపారని, నిర్లక్ష్యంగా ఉన్న డాక్టర్లపై చర్యలు తీసుకుంటూ భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చూస్తామని తెలిపారు.

మహిళల భద్రతే ప్రాధాన్యం

- మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం ద్వారా రూ.12 వేల కోట్ల సేవలు
- రాఖీ పౌర్ణమికి 5 వేల ఆర్టీసీ బస్సులు నడిపాం
- ఆర్టీసీ బస్సులో ప్రయాణించిన మంత్రి పొన్నం ప్రభాకర్

మన తెలంగాణ /హుస్నాబాద్: రాఖీ పౌర్ణమి సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ పందిళ్ల నుంచి హుస్నాబాద్ బస్‌స్టేషన్ వరకు ఆర్టీసీ బస్సులో ప్రయాణించారు. మహిళా ప్రయాణికులతో ఆత్మీయంగా ముచ్చటించగా, వారు మంత్రికి రాఖీలు కట్టారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. మహాలక్ష్మి పథకం ద్వారా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పిస్తున్నామని, ఇప్పటివరకు సుమారు రూ.12 వేల కోట్ల విలువైన ప్రయాణ సేవలు అందించామని తెలిపారు. రాఖీ పౌర్ణమి సందర్భంగా ప్రయాణికుల రద్దీకి అనుగుణంగా దాదాపు 5 వేల బస్సులను అందుబాటులో ఉంచామని చెప్పారు. పండుగ రోజున ప్రజలకు సేవలందిస్తున్న ఆర్టీసీ డ్రైవర్లు, కండక్టర్లను అభినందించారు. మహిళల సంక్షేమం, సాధికారతకు ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందని మంత్రి పేర్కొన్నారు.

హుస్నాబాద్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో రాఖీ పౌర్ణమి

హుస్నాబాద్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో రాఖీ పౌర్ణమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. మున్సిపల్ చైర్మన్ దండి లక్ష్మి, వైస్ చైర్మన్ చిత్తారి పద్మ, కౌన్సిలర్లు, కాంగ్రెస్ మహిళా నాయకులు, కార్యకర్తలు మంత్రి పొన్నం ప్రభాకర్‌కు రాఖీలు కట్టి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి మహిళా సోదరీమణులతో ఆప్యాయంగా ముచ్చటించి, వారికి స్వీట్లు తినిపించారు. రాఖీ పౌర్ణమి అన్నాచెల్లెళ్ల, అక్కాతమ్ముళ్ల ప్రేమ, ఆప్యాయతకు ప్రతీక అని మంత్రి అన్నారు. మహిళల భద్రత, గౌరవం, సంక్షేమానికి ప్రజా ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. ప్రతి కుటుంబంలో ప్రేమ, శాంతి, సంతోషం వెల్లివిరియాలని ఆకాంక్షించారు.

31తో చేయూత పింఛన్ల గడువు పూర్తి

- అర్హులైన వారు వెంటనే దరఖాస్తు చేసుకోవాలి
- కొత్త పింఛన్లకు దరఖాస్తుల స్వీకరణ

మన తెలంగాణ/ సిద్దిపేట రూరల్ : చేయూత పథకం కింద కొత్త సామాజిక భద్రతా పింఛన్లకు దరఖాస్తు చేసుకునేందుకు ఈనెల 31వ తేదీ చివరి తేదీ అని జిల్లా కలెక్టర్ కె. హైమావతి తెలిపారు. కలెక్టరేట్‌లో చేయూత కొత్త పింఛన్ల మంజూరు2026కు సంబంధించిన గోడపత్రికను కలెక్టర్ ఆవిష్కరించారు. వితంతువులు, ఒంటరి మహిళలు, దివ్యాంగులు, గీత, చేనేత కార్మికులు, రక్తసంబంధిత వ్యాధులతో బాధపడుతున్న వారు, ఫైలేరియా బాధితులకు కొత్త పింఛన్లు మంజూరు చేయనున్నట్లు తెలిపారు. ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకున్న వారు గ్రామీణ ప్రాంతాల్లో గ్రామ పంచాయతీ కార్యదర్శి లేదా ఎంపీడీఓ కార్యాలయంలో, పట్టణ ప్రాంతాల్లో వార్డు అధికారి లేదా మున్సిపల్ కమిషనర్ కార్యాలయంలో దరఖాస్తులు అందించాలని సూచించారు. అర్హులైన వారు గడువులోగా దరఖాస్తు చేసుకోవాలని కోరారు.ఈ ఈ కార్యక్రమంలో ఇంచార్జీ డీఆర్డీఓ రమేష్, అడిషనల్ డీఆర్డీఏ సుధీర్ తదితరులు ఉన్నారు.

డ్యూటీ డాక్టర్ల గైర్హాజరుపై మంత్రి ఆగ్రహం

- ప్రైవేట్ డాక్టర్‌తో చికిత్సపై విచారణకు ఆదేశం
- ప్రాణాలతో చెలగాటమాడితే ఉపేక్షించే లేదు

మన తెలంగాణ /జహీరాబాద్: జహీరాబాద్ ఏరియా ప్రభుత్వ ఆసుపత్రిలో డ్యూటీ డాక్టర్లు గైర్హాజరవ్వడం, వారి స్థానంలో ప్రైవేట్ డాక్టర్తో చికిత్స అందించడంపై రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆసుపత్రిలోని వైద్యుల కొరత, విధి నిర్వహణలో నిర్లక్ష్యంపై వివిధ పత్రికలలో వచ్చిన వార్తా కథనాలపై స్పందించిన ఆయన, శుక్రవారం నాడు రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి డాక్టర్ క్రిస్టినా జెడ్ చొంగ్తు, సంగారెడ్డి జిల్లా కలెక్టర్లతో ఫోన్లో మాట్లాడారు. ఆసుపత్రిలో జరిగిన ఈ ఘటనపై వెంటనే సమగ్ర విచారణ జరిపి నివేదిక సమర్పించాలని, బాధ్యులైన వారిపై తక్షణమే కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు పునరావృత్తం కాకుండా చూడాలని స్పష్టం చేస్తూ, ప్రభుత్వ ఆసుపత్రులకు వచ్చే పేద రోగుల సేవల్లో నిర్లక్ష్యం వహిస్తే ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదని హెచ్చరించారు.

అమ్మవారి ఆశీస్సులతో ప్రజలందరూ చల్లగా ఉండాలి

- ఆడపడుచులకు రాఖీ పౌర్ణమి శుభాకాంక్షలు
- సంతోషిమాతను దర్శించుకున్న హరీశ్ రావు

మన తెలంగాణ/సిద్దిపేట అర్బన్ : సంతోషి అమ్మవారి ఆశీస్సులతో ప్రజలందరూ చల్లగా ఉండాలని మాజీ మంత్రి, ఎమ్మెల్యే తన్నీరు హరీష్‌రావు కోరుకున్నారు. శ్రావణ మాసం, రాఖీ పౌర్ణమి సందర్భంగా సిద్దిపేట పట్టణంలోని శ్రీ సంతోషిమాత ఆలయంలో అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రావణ మాసం అమ్మవారికి, ఆడపడుచులకు ఎంతో పవిత్రమైన మాసమన్నారు. సంతోషిమాత జన్మదినం రోజున అమ్మవారిని దర్శించుకోవడం పుణ్యంగా భావిస్తున్నానని తెలిపారు. అమ్మవారి ఆశీస్సులతో ప్రజలందరికీ మంచి జరగాలని, అందరూ సుఖసంతోషాలతో ఉండాలని ప్రార్థించారు. ఆడపడుచులకు రాఖీ పౌర్ణమి శుభాకాంక్షలు తెలిపారు. ఆలయ అర్చకులు, ఈఓ అమ్మవారి ప్రసాదాన్ని అందజేసి ఆశీర్వదించారు. ఆలయంలో నిర్వహించిన ఉద్యాపన పూజ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు.

పాఠశాలలో టీవీ చోరీ

- నిందితుడి అరెస్ట్
- చోరీకి గురైన 63 అంగుళాల టీవీ స్వాధీనం

మన తెలంగాణ/ వర్గల్ : మీనాజీపేట గ్రామంలోని జెడ్పీహెచ్ఎస్ పాఠశాలలో టీవీ చోరీ కేసును గౌరారం పోలీసులు ఛేదించారు. నిందితుడిని అరెస్ట్ చేసి చోరీకి గురైన బిపిఎల్ 63 అంగుళాల ఎల్ఈడి టీవీని స్వాధీనం చేసుకున్నారు.పోలీసుల వివరాల ప్రకారం.. నిందితుడు పాఠశాల ల్యాబ్ గది తాళం పగలగొట్టి టీవీని చోరీ చేసి సమీపంలోని పొదల్లో దాచాడు. అనంతరం టీవీని తీసుకుని గౌరారం బస్టాండ్ వద్ద బస్సు కోసం వేచి ఉండగా పోలీసులు పట్టుకున్నారు. నిందితుడిని అరెస్ట్ చేసి తదుపరి చట్టపరమైన చర్యలు చేపట్టినట్లు పోలీసులు తెలిపారు. నిందితుడిని పట్టుకోవడంలో చాకచక్యంగా వ్యవహరించిన ఎస్ఐ ఆరోగ్యం, కానిస్టేబుళ్లు రవి, గౌతంలను సీఐ రవిరాజు అభినందించారు. అనుమానాస్పద వ్యక్తులు, కార్యకలాపాలు కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని సూచించారు.

యూకో బ్యాంక్ | అస్సెట్ మేనేజ్‌మెంట్ బ్రాంచ్: 6-3-1108, గ్రౌండ్ ఫ్లోర్, నవభారత్ ఛాంబర్స్, రాజ్ భవన్ రోడ్, సోమాజిగూడ, హైదరాబాద్-500082.
E-Mail: asmahy@ucobank.co.in, 040-29554098, 8337063850, 9686813344

(రూల్ - 6(2))
చరాస్తి అమ్మకం కొరకు అమ్మకం ప్రకటన

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 6(2) నిబంధనల ప్రకారం చరాస్తుల అమ్మకం కొరకు ఇ-వేలం అమ్మకపు ప్రకటన. సాధారణ ప్రజలకు మరియు ముఖ్యంగా రుణగ్రహీత(లు) మరియు హామీదారు(లు)కు తెలియజేయడమేమనగా, సెక్యూర్డ్ క్రెడిటార్‌కు తనఖా పెట్టిన/ తాకట్టు పెట్టిన/ ఛార్జి చేసిన దిగువ తెలిపిన చరాస్తిని యూకో బ్యాంక్, ఎఎంబి హైదరాబాద్ సెక్యూర్డ్ క్రెడిటార్ యొక్క అధీకృత అధికారిచే భౌతిక స్వాధీనం చేసుకోబడి, శ్రీ యెర్రంశెట్టి శోభన్ (మరణించినారు) & శ్రీమతి యెర్రంశెట్టి విజయ, ఫ్లాట్ నం.102, మొదటి అంతస్తు, విజర్ హైట్స్, ప్లాట్ నం.80 & 82, బాచుపల్లి, మియాపూర్ రోడ్, రంగారెడ్డి జిల్లా, హైదరాబాద్-500074 మరియు శ్రీ మహాలక్ష్మి ట్రేడర్స్, షాప్ నం.1, సర్వే అర్బర్, కిలాసిస్ రెడ్డి కాలనీ, మియాపూర్, హైదరాబాద్-500074 వారి నుండి యూకో బ్యాంక్, ఎఎంబి హైదరాబాద్, సెక్యూర్డ్ క్రెడిటార్‌కు 01.08.2026 నాటికి బకాయిలు రూ. 76,57,237/- (30-07-2026 వరకు వడ్డీ లెక్కించబడినది) వసూలు చేయడానికి "ఎక్కడ ఎలా ఉన్నదో అక్కడ అలా" మరియు "అక్కడ ఏమున్నదో అది" ప్రాతిపదికన 30 సెప్టెంబర్, 2025 న విక్రయించబడును.

చరాస్తుల వివరణ : FORD FIGO 1.4 TDCI EXI DSL BSIV - CAR

వివరాలు	సంఖ్యలు / వివరాలు		
Registration No.	AP 28 BY 7452	Date of Registration	29-04-2014
Fuel Type	Diesel	Financier/Hypothecated to	UCO BANK
Owner Name	Sobhan Yerra Swamy Y	Registration Authority	RTA, Medchal
Cubic Capacity	1399	Body Type	Sedan
Wheel Base	2499	TAX Valid upto	28-03-2026
Seating Capacity	5	Status of Car	Active
Unladen Weight	1106	Registration Certificate issued by	Andhra Pradesh Transport Department
Engine Number	EL09175		
Chasis Number	MAJ1XXMRJ1EL09175	Registration valid upto	28-04-2029
Tax Paid Date	29-03-2014	Original RC	Not Available
Tax Amount	Rs.86,950/- (Life Time)	Car Seized by Bank and Address to See/visit at	UCO BANK, Zonal Office, Parking Area, Road No.10, Banjara Hills, Hyderabad-500034.
Vehicle Class	Motor Car		
Month/Year of Mfg	1/2014		
Vehicle Colour	Chill		

రిజర్వ్ ధర : రూ. 35,000/-, బయానా : రూ. 3,500/-

షరతులు & నిబంధనలు :- (1) ఈ అమ్మకం సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002లో నిర్దేశించిన విధంగా నిబంధనలు మరియు షరతులకు లోబడి ఉంటుంది. అమ్మకానికి సంబంధించిన పూర్తి వివరాలు/ షరతులు వెబ్‌సైట్/ వెబ్ పోర్టల్ https://baanknet.com, https://www.ucobank.com లలో అందుబాటులో ఉన్నాయి/ ప్రచురించబడ్డాయి. (2) ఈ చరాస్తులు/ ఆస్తులు "ఎక్కడ ఎలా ఉన్నదో అక్కడ అలా", "అక్కడ ఏమున్నదో అది", "ఎప్పుడి ఉన్నట్లుగా" ప్రాతిపదికన విక్రయించబడుతున్నాయి. (3) పైన పేర్కొన్న చరాస్తుల/ఆస్తుల వివరాలలో (అనుబంధం-1) తెలిపిన వివరాలు అధీకృత అధికారి తెలిసినంత వరకు తెలియపర్చబడినవి. అయితే, ఈ ప్రకటనలో ఏదైనా పొరపాట్లు, తప్పులు సమాచారం లేదా లోపాలు ఉంటే వాటికి అధీకృత అధికారి బాధ్యత వహించరు. (4) ఈ అమ్మకం URL: https://baanknet.com వెబ్‌సైట్‌లోని ఇ-వేలం ప్లాట్‌ఫామ్ ద్వారా 30 సెప్టెంబర్, 2026 న నిర్వహించబడుతుంది. (5) వేలంలో పాల్గొనడానికి వీలుగా స్వయంగా బిడ్ వేయడానికి ఒక ప్రతినిధిని నియమించుకునే హక్కు బ్యాంకుకు ఉంది. (6) వేలంలో విజయం సాధించిన బిడ్డర్, బ్యాంకు నుండి అమ్మకపు ధృవీకరణ పత్రం జారీ అయిన తేదీ నుండి 15 రోజులలోపు, బిడ్ రాత్మోడియాన్ని ప్రకారం ఆ వస్తువులను విడిచిని స్వాధీనం చేసుకుని, తరలించాలి. ఈ ప్రక్రియలో సంబంధిత ప్రాంగణంలోని భూమి, భవనం మరియు ఇతర నిర్మాణాలకు ఎటువంటి నష్టం లేదా విలువ తగ్గుదల కలగకుండా చూసుకోవాల్సిన బాధ్యత మరియు ఖర్చు పూర్తిగా బిడ్డరుదే. (7) ఐటమ్‌లను ముందస్తు అపాయింట్‌మెంట్ తీసుకుని మరియు బ్యాంకు అధీకృత అధికారుల సమక్షంలో ఒకే విడతలో అక్కడి నుండి తరలించాలి.

బయానా చెల్లింపు - చివరి తేది : 29 సెప్టెంబర్, 2026
వేలం తేది మరియు సమయం : 30 సెప్టెంబర్, 2026 (సాయంత్రం 5.00 గంటల వరకు)
తేది: 28-08-2026, ప్రదేశం: హైదరాబాద్ | సం/- అధీకృత అధికారి, యూకో బ్యాంక్

సీసీ కెమెరాల సాయంతో బంగారం గుర్తింపు

మన తెలంగాణ/పుల్కల్: ఆటోలో ప్రయాణిస్తుండగా పోగొట్టుకున్న బంగారు నగలు, నగదును సీసీ కెమెరాల ఫుటేజీ ఆధారంగా గుర్తించినట్లు పోలీసులు తెలిపారు. పుల్కల్ మండలం గొంగ్లూరు గిరిజన తండాకు చెందిన పోస్టుమాన్ రమావత్ అమర్సింగ్ కుటుంబం సోమవారం ఆటోలో ప్రయాణిస్తుండగా సుమారు 15 తులాల బంగారు నగలు, రూ.15 వేల నగదు, మొబైల్ ఫోన్ ఉన్న బ్యాగు రోడ్డుపై పడిపోయిన విషయం తెలిసిందే. ఈ ఘటనపై బాధితుడు పోలీసులకు ఫిర్యాదు చేయడంతో పోలీసులు గంగోజిపేట, తాడ్దానిపల్లి పరిసరాల్లోని సీసీ కెమెరాల ఫుటేజీలను పరిశీలించారు. సీసీ కెమెరాల ఆధారంగా ఇషోజిపేట్ గ్రామానికి చెందిన ఇద్దరు యువకులకు బంగారు నగలు దొరికినట్లు గుర్తించిన పోలీసులు వారిని సంప్రదించి పోయిన బంగారు నగలను స్వాధీనం చేసుకున్నారు. అనంతరం ఎస్సై నల్లా విశ్వజన్ బాధితుడు అమర్సింగ్‌కు బంగారు నగలను అప్పగించారు. దీంతో బాధిత కుటుంబం పోలీసులకు కృతజ్ఞతలు తెలిపింది. ఈ సందర్భంగా ఎస్సై విశ్వజన్ మాట్లాడుతూ ప్రతి గ్రామంలో సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలని గ్రామాల సర్పంచ్‌లను కోరారు. సీసీ కెమెరాల ఏర్పాటు వల్ల నేరాల నియంత్రణతో పాటు తప్పిపోయిన వస్తువులు, వ్యక్తుల ఆచూకీ గుర్తించడంలో కూడా ఎంతగానో ఉపయోగపడుతుందని తెలిపారు.

LIC HFL | **ఎల్ఐసి హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్**
నెం. 201, 2వ అంతస్తు, క్రిష్ సఫైర్ బిల్డింగ్, ఇమేజ్ హాస్పిటల్, హైటెక్ సిటీ మెయిన్ రోడ్, మాదాపూర్, హైదరాబాద్-500081

స్వాధీనతా ప్రకటన
(రూల్ 8(1) క్రింద స్థిరాస్తి)

ఇందుమూలముగా తెలియజేయడమేమనగా సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 3తో చదువబడే సెక్షన్ 13(2) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకొనుచూ ఎల్ఐసి హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్, హైదరాబాద్ వారి అధీకృత అధికారి అయిన ఈ క్రింది సంతకందారు జారీ చేసిన డిమాండ్ నోటీసు ప్రకారము దిగువ రుణగ్రహీతలను వారి పేర్లకు ఎదురుగా తెలియజేయబడిన రుణ బకాయి మొత్తము మరియు తదుపరి వడ్డీ/ వ్యయాలు వగైరాతో సదరు నోటీసు స్వీకరణ తేదీ నుండి 60 రోజులలోగా తిరిగి చెల్లించుమని కోరడమైనది.

1) రుణగ్రహీత(లు) పేరు: 1) శ్రీమతి పుష్పలీల పవల్లాన్ (ప్రధాన దరఖాస్తుదారు) ఖాతా సంఖ్యా: 710500004642, డిమాండ్ నోటీసు తేది: 17.04.2025, డిఎపిసిపి తేది: 11.06.2025; లాంఛనప్రాయ స్వాధీనం తేది: 25.06.2026, రావల్సిన రుణ బకాయి మొత్తం: తేది: 17.04.2025 నాటికి రూ. 9,81,047.17 (రూపాయలు తొమ్మిది లక్షల ఎనభై ఒక్క వేల నలభై ఏడు మరియు పైసలు పదిహేడు మాత్రమే) వర్తించు అనుషంగిక ఛార్జీలు, ఖర్చుల తోపాటు. స్థిరాస్తి వివరణ: సేల్ డీడ్ డాక్యుమెంట్ నం. 11570/2013 తేది 29.10.2013 రిజిస్టర్ చేయబడి సమోద్ధైన శ్రీమతి పవల్లాన్ పుష్పలీల భర్త శ్రీ వి అనంత రామన్ గౌడ్ కి చెందియుండి, రంగారెడ్డి జిల్లా, ఉప్పల్ సబ్ రిజిస్ట్రార్ అధికార పరిధిలో రంగారెడ్డి జిల్లా, జిహెచ్ఎంసి ఉప్పల్ సర్కిల్-2 క్రింద ఉప్పల్ మండలం, రామాంతపూర్ గ్రామం, ఇందిరా నగర్ కాలనీ వద్దగల 100 చ.గ.ల విస్తీర్ణం, సర్వే నం.లు66 & 67 లో ప్లాట్ నం. 46 తూర్పు భాగములోగల గృహము యావదాస్తి. సరిహద్దులు: ఉత్తరం: ప్లాట్ నం. 36, 35, & 35/బి, దక్షిణం: 20' వెడల్పు రోడ్డు, తూర్పు: ప్లాట్ నం.లు 47, 47/ఏ, లో ఇంటి నం. 3-6-55/ఎఫ్/15/1, పడమర: ప్లాట్ నం. 46 పడమర భాగము.

2) రుణగ్రహీత(లు) పేరు: 1) శ్రీ సతీష్ కె (ప్రధాన దరఖాస్తుదారు) ఖాతా సంఖ్యా: 710500012208/ 710500019501 డిమాండ్ నోటీసు తేది: 07.08.2025 లాంఛనప్రాయ స్వాధీనం తేది: 26.08.2026, రావల్సిన రుణ బకాయి మొత్తం: తేది: 07.08.2025 నాటికి రూ. 38,08,301.37 (రూపాయలు ముప్పై ఎనిమిది లక్షల ఎనిమిది వేల మూడు వందల ఒక్క మరియు పైసలు ముప్పై ఏడు మాత్రమే) వర్తించు అనుషంగిక ఛార్జీలు, ఖర్చుల తోపాటు. స్థిరాస్తి వివరణ: ఎస్ఆర్ఓ, నారపల్లి పరిధిలో మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లా, మేడిపల్లి మండలం బోడుప్పల్ మున్సిపాలిటి క్రింద చెంగిచెర్ల గ్రామం, క్రాంతి నగర్ కాలనీ వద్దగల 100 చ.గ.లు లేదా 83.6 చ.మీ.ల. విస్తీర్ణం (ఫ్లింత్ ఏరియా 822 చ.అ.లతో) సర్వే నం. 76/1 నుండి 76/6 భాగాలలో ప్లాట్ నం. 756/పడమర భాగములో గల గృహము యావదాస్తి. సరిహద్దులు : ఉత్తరం: 25' వెడల్పు రోడ్డు, దక్షిణం: పొర్శు, తూర్పు: ప్లాట్ నం.756, తూర్పు భాగము, పడమర : ప్లాట్ నం.755.

కాని పైన తెలిపిన రుణగ్రహీతలు బకాయి మొత్తమును తిరిగి చెల్లించుటలో విఫలమైనందున, సదరు రూల్‌లోని రూల్ 8తో చదవబడు సదరు చట్టంలోని సెక్షన్ 13(4) క్రింద అతనికి సంక్రమించిన అధికారాలను వినియోగించుకొనుచూ దిగువ సంతకముదారు క్రింద తెలిపిన ఆస్తిని పైన తెలిపిన తేదీలలో స్వాధీనం చేసుకోవడమైనదని రుణగ్రహీతలకు మరియు సాధారణ ప్రజానీకమునకు తెలియజేయడమైనది. కావున ప్రత్యేకించి రుణగ్రహీతలను మరియు సాధారణ ప్రజానీకమును హెచ్చరించడమేమనగా సదరు ఆస్తితో ఎటువంటి లావాదేవీలు జరుపరాదనియు ఒకవేళ జరిపినట్లయితే ఎల్ఐసి హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ వారికి వారి పేర్లకు ఎదురుగా తెలిపిన బకాయి మొత్తమును మరియు దానిపై తదుపరి చెల్లించిన వడ్డీ & వ్యయాల క్రింద వర్తించును.
సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొనుటకు లభించే సమయానికి సంబంధించి సదరు చట్టములోని సెక్షన్ 13 సబ్‌సెక్షన్ (8)లోని నిబంధనలను గమనించవలసిందిగా రుణగ్రహీతలను కోరడమైనది.

తేది: 26.08.2026 | సం/-అధీకృత అధికారి,
ప్రదేశము: హైదరాబాద్ | ఎల్ఐసి హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్.

RBL BANK | **ఆర్‌బిఎల్ బ్యాంక్ లిమిటెడ్** రిజిస్టర్డ్ కార్యాలయం: 1వ లేన్, షాహుపురి, కొల్హాపూర్-416001
బ్రాంచ్ ఆఫీస్: డి. 6-3-865, గ్రౌండ్ ఫ్లోర్, పై హోమ్ జాయిర్, గ్రీన్ పార్క్ ఎదురుగా, అమీర్‌పేట్, హైదరాబాద్-500016
ఇ-వేలం అమ్మకం ప్రకటన (SARFAESI యాక్ట్ 2002 క్రింద)

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 (SARFAESI యాక్ట్) మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 (రూల్స్) యొక్క రూల్ 8(6) నిబంధనలతో చదువబడుతూ బ్యాంక్‌కు తనఖా పెట్టిన క్రింది స్థిరాస్తుల అమ్మకము కొరకు ఇ-వేలం అమ్మకం ప్రకటన

ఈ నోటీసు ద్వారా ప్రత్యేకించి రుణగ్రహీత, హామీదారు(లు) మరియు తనఖాదారు(లు) మరియు సాధారణ ప్రజానీకమునకు తెలియజేయడమేమనగా ఆర్‌బిఎల్ బ్యాంక్ లిమిటెడ్ ("సెక్యూర్డ్ క్రెడిటార్/బ్యాంక్") తనఖా/కుదవ పెట్టిన క్రింద తెలిపిన స్థిరాస్తుల యొక్క అధీకృత అధికారిచే SARFAESI యాక్ట్ మరియు రూల్స్‌తో చదవబడును సెక్షన్ 14 & సెక్షన్ 13(4) క్రింద భౌతికముగా స్వాధీనం చేసుకొని వాటిని ఇ-వేలం పద్ధతిలో క్రింద తెలిపిన ప్రకారం బిడ్లు ఆహ్వానించుట ద్వారా రూల్స్‌లోని రూల్ 8 & 9 క్రింద వివరణాత్మకంగా తెలిపినట్లు బ్యాంకుకు చెందిన బకాయిలు + వడ్డీతో వసూలు చేసుకొనుటకు సదరు ఆస్తులను "ఎక్కడ ఎలా ఉంటే, ఏది ఎలా ఉంటే మరియు ఏదైతే ఎలా ఉంటే అది అలాగే" నిబంధనపై రిజర్వ్ పద్ధతి కాకుండా తేది: 07.10.2026 న వాటిని అమ్మబడును.

పార్టీల సంక్షిప్త వివరణ, రావలసిన బకాయిలు మరియు ఆస్తి

క్ర. నం.	రుణగ్రహీత & సహ-రుణగ్రహీతలు/ హామీదారు(ల) పేరు	SARFAESI యాక్ట్ క్రింద డిమాండ్ & స్వాధీనతా నోటీస్ తేది, డిమాండ్ నోటీస్ ప్రకారం బకాయి మొత్తం.	తనిఖీ తేది & సమయం	రిజర్వు ధర & ధరావత్తు	ఇ-వేలం తేది/ సమయం బిడ్డు పెంపుదల మొత్తం	డాక్యుమెంట్స్ తో సహా బిడ్ల స్వీకరణకు ఆఖరు తేది	అధీకృత అధికారి పేరు/ ఫోన్ నెం./ ఇ-మెయిల్ ఐడి
1	1) శ్రీ కిల్లి వరాహ నరసింహం, ఫ్లాట్ నం. 301, 3వ అంతస్తు, సుదర్శ సాయినిధి అశోక్ నగర్, గోల్డెన్ హాస్పిటల్ వైల్ ఫీల్డ్స్, అశోక్ నగర్, హై-టెక్ సిటీ, హైదరాబాద్-500081. మరియు: దుయెల్ ఇండియా పోలర్స్ హైదరాబాద్ ప్రైవేట్ లిమిటెడ్, రోడ్ నం.2, ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్, గచ్చిబౌలి, హైదరాబాద్, తెలంగాణ-500032 (రుణగ్రహీత & తనఖాదారు), 2) శ్రీ వగిళ్ళపల్లి జయంత్, 6-3-159/10/12, 1వ అంతస్తు, బంజారా హిల్స్, హైదరాబాద్, తెలంగాణ-500034. మరియు: 3-1-59, మెయిన్ రోడ్, దొనకల్, వరంగల్, తెలంగాణ-506381 (సహ-రుణగ్రహీత).	07.01.2026 నాటికి రూ. 31,07,794.60 (రూపాయలు ముప్పై ఒక లక్షల ఏడు వేల ఏడు వందల తొంభై నాలుగు మరియు పైసలు అరవై మాత్రమే) డిమాండ్ నోటీసు తేది : 08.01.2026 లాంఛనప్రాయ స్వాధీనతా తేది: 14.05.2026	30.09.2026 ఉ. 11.00 గం.ల నుండి మ. 2.30 గం.ల మధ్య	రూ. 68,34,000/- (రూపాయలు అరవై ఎనిమిది లక్షల ముప్పై నాలుగు వేల మాత్రమే) ధరావత్తు: రూ. 6,83,400/- (రూపాయలు ఆరు లక్షల ఎనభై మూడు వేల నాలుగు వందలు మాత్రమే) పెంపుదల మొత్తం: రూ. 50,000/- (రూపాయలు యాభై వేలు మాత్రమే)	07.10.2026 ఉ. 11.30 గం.ల నుండి మ. 12.30 గం.ల వరకు ప్రతిది 5 నిమిషాల అపరిమిత పొడిగింపుతో	06.10.2026 న లేదా అలోగా సా. 5.00 గం.ల వరకు	శ్రీ గుణశీలన్ ఎ 9600144498 / gunaseelan.a@rbl.bank.in
	ఆస్తి వివరాలు : మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లా, ఉప్పల్ మండలం, ఉప్పల్ సర్కిల్, జిహెచ్ఎంసి క్రింద ఉప్పల్ ఖల్సా గ్రామం, స్వరూప్‌నగర్, బ్లాక్ నెం. 4 వద్ద 144 చ.గ.లు లేదా 120.38 చ.మీ.ల విస్తీర్ణం, సర్వే నెం. 17లో ప్లాట్ నెం. 83 భాగము & 83/ఏ భాగము [VLT No. 6020036366] యావత్తు. సరిహద్దులు: ఉత్తరం: ప్లాట్ నెం. 83 భాగము, దక్షిణం: ప్లాట్ నెం. 84, తూర్పు: 25' వెడల్పు రోడ్డు, పడమర: ప్లాట్ నెం. 83 భాగము & 83/ఏ భాగము మరియు ఎస్. గౌరమ్మ యొక్క ఇ.నెం. 2-20-97/36/ఏ.						
2	1) శ్రీ సుద్దాల రఘు, నం.5-3/28/47/29 మరియు 30, ఫ్లాట్ నం.28 & 30, ఆర్ఎస్ఎస్ రాయల్ మెడోస్, ఆర్ఎన్ఎస్ డ్రీమ్స్ హోమ్స్ దగ్గర, బోడుప్పల్ గ్రామం మరియు మున్సిపాలిటీ, మేడిపల్లి మండలం, మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా, తెలంగాణ-500092 (రుణగ్రహీత, తనఖాదారు & సహ-రుణగ్రహీత), 2) శ్రీమతి సద్దా ప్రేమలత, నం.5-3/28/47/29 మరియు 30, ఫ్లాట్ నం.28 & 30, ఆర్ఎస్ఎస్ రాయల్ మెడోస్, ఆర్ఎన్ఎస్ డ్రీమ్స్ హోమ్స్ దగ్గర, బోడుప్పల్ గ్రామం మరియు మున్సిపాలిటీ, మేడిపల్లి మండలం, మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా, తెలంగాణ-500092. (సహ-రుణగ్రహీత), 3) మెస్సర్స్ శ్రీవెంకట నర్సింహ్మ (ప్రాతినిధ్యంవహించు దాని యజమాని శ్రీ సుద్దాల రఘు, నం.5/3/1/ఆర్299, ప్లాట్ నం.298 & 299, ఆర్ఎన్ఎస్ కాలనీ, బోడుప్పల్, హైదరాబాద్, తెలంగాణ-500092. (రుణగ్రహీత).	08.04.2025 నాటికి రూ. 48,21,077.08 (రూపాయలు నలభై ఎనిమిది లక్షల ఇరవై ఒక్క వేల డెబ్బై ఏడు మరియు పైసలు ఎనిమిది మాత్రమే) డిమాండ్ నోటీసు తేది : 08.04.2025 భౌతిక స్వాధీనతా తేది: 23.07.2026	30.09.2026 11.00 P.M నుండి 2.30 P.M మధ్య	రూ. 66,24,000/- (రూపాయలు అరవై ఆరు లక్షల ఇరవై నాలుగు వేల మాత్రమే) ధరావత్తు: రూ. 6,62,400/- (రూపాయలు ఆరు లక్షల అరవై రెండు వేల నాలుగు వందలు మాత్రమే) పెంపుదల మొత్తం: రూ. 50,000/- (రూపాయలు యాభై వేలు మాత్రమే)	07.10.2026 ఉ. 11.30 గం.ల నుండి మ. 12.30 గం.ల వరకు ప్రతిది 5 నిమిషాల అపరిమిత పొడిగింపుతో	06.10.2026 న లేదా అలోగా సా. 5.00 గం.ల వరకు	శ్రీ గుణశీలన్ ఎ 9600144498 / gunaseelan.a@rbl.bank.in
	ఆస్తి వివరాలు : తెలంగాణ, మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లా, మేడిపల్లి మండలం, బోడుప్పల్ గ్రామం & మున్సిపాలిటీ వద్దగల "ఆర్ఎన్ఎస్ రాయల్ మెడోస్" గా పిలువబడుతూ ప్లింత్ ఏరియా 832.50 చ.అ.లు కలిగి ఉండి (అనగా సబ్ ప్లాట్ నం. 29 ఉత్తర భాగము విస్తీర్ణం 112.5 చ.గ.లు. & సబ్ ప్లాట్ నం. 30 దక్షిణ భాగము విస్తీర్ణం 30.00 చ.గ.లు.) 142.5 చ.గ.లు లేదా 119.13 చ.మీ.ల. విస్తీర్ణం ప్లాట్ నం.లు 4, 5&6 యొక్క దక్షిణ భాగము, సబ్ ప్లాట్ నం. 29ఉత్తర భాగములో 30 నం. 5-3/28/47/29/30 (పిటిఐఎన్ నం. 200003462) గల గృహము యావదాస్తి. సరిహద్దులు: ఉత్తరం: సబ్ ప్లాట్ నం. 30 ఉత్తర భాగము, దక్షిణం: సబ్ ప్లాట్ నం. 29 దక్షిణ భాగము, తూర్పు: సబ్ ప్లాట్ నం. 5&6 పడమర: 25' వెడల్పు రోడ్డు. ఈ ఆస్తి శ్రీ సుద్దాల రఘు కు చెంది యున్నది.						

నియమ నిబంధనలు :
1) సదరు ఇ-వేలం అమ్మకము ఇ-వేలం పోర్టల్పై ఆన్‌లైన్ ద్వారా నిర్వహించబడును. ఆసక్తిగల బిడ్డర్లు వెబ్‌సైట్ https://www.bankeauctions.com & https://www.rblbank.com/pdf-pages/newsలో లభించు వేలం యొక్క వివరణాత్మక నియమ నిబంధనలను ఇ-వేలంలో భాగముగా వారి బిడ్లు దాఖలు చేయక పూర్వమే చదువుకొనవలెను.
2) బిడ్లు దాఖలుకు పూర్వమే ఆస్తి మరియు స్పష్టీకరణం యొక్క వివరములు గురించి వారంతట వారే తనిఖీ చేసుకొని తృప్తి చెంది దాఖలు చేయుట వారిదే బాధ్యత.
3) వెబ్ పోర్టల్ https://www.bankeauctions.com లాగిన్ ఐడి & పాస్‌వర్డ్ (యూజర్ ఐడి & పాస్‌వర్డును వారిచేరు https://www.bankeauctions.comలో ఉచితముగా నమోదు చేయంది పొందవచ్చును) వారి పత్రములు మరియు ధరావత్తు వివరములను దాఖలు చేయవలెను. ధరావత్తును ఏదైనా షెడ్యూల్డ్ కమర్షియల్ బ్యాంక్ ద్వారా "ఆథరైజ్డ్ ఆఫీసర్, ఆర్‌బిఎల్ బ్యాంక్ లిమిటెడ్" పేరున 06.10.2026 న సా. 5.00 గం.ల లోగా డిమాండ్ డ్రాఫ్ట్ రూపంలో చెల్లించవలెను.
4) ఆసక్తిగల బిడ్డర్లు ఇ-వేలంపై మెస్సర్స్ సి1 ఇండియా ప్రైవేట్ లిమిటెడ్, సంప్రదించవలసిన నెం. 7291981124/25/26 నుండి ఆన్‌లైన్ శిక్షణ/మద్దతు పొందవచ్చును. ఆస్తికి సంబంధించి ఏదైనా విచారణల కొరకు సంప్రదించవలసిన వ్యక్తి శ్రీ ధరణీ కృష్ణ, మొబైల్ నెం. 9948182222, e-mail-id: telangana@c1india.com కు సంప్రదించవచ్చును, అంతేగాక శ్రీ గుణశీలన్ ఎ, అధీకృత అధికారి (మొబైల్ నెం.9600144498,ఇ-మెయిల్:gunaseelan.a@rbl.bank.in) కు కూడా సంప్రదించవచ్చును.
5) ఎటువంటి ముందస్తు కారణం తెలుపకుండా ఏ సమయంలోనైనా వేలము రద్దు/వాయిదా వేయుట లేదా ఆస్తి లేదా కొన్ని బిడ్లను అంగీకరించుట లేదా నిరాకరించుటకు అధీకృత అధికారికి పూర్తి హక్కులు కలవు మరియు ఇందుకు సంబంధించి వారిదే తుది నిర్ణయము మరియు దానికి కట్టుబడి ఉండవలెను.

SARFAESI చట్టం క్రింద 30 రోజుల చట్టబద్ధ అమ్మకపు నోటీసు
ఇ-వేలం తేది కంటే ముందుగా లావాదేవీ పత్రముల ప్రకారం పైన తెలిపిన బకాయి మొత్తం, తదుపరి వడ్డీ + అపరాధ మరియు ఇతర వడ్డీ మరియు మొత్తములను పైన గుర్తించబడిన రుణగ్రహీత, హామీదారు(లు) మరియు తనఖాదారు(లు)ను చెల్లించవలసిందిగా కోరుతూ విఫలమైనచో బకాయిల వసూలు కొరకు ఆస్తిని వేలం వేయబడును/అమ్మబడును.

తేది: 29.08.2026, ప్రదేశం: హైదరాబాద్ | సం/- అధీకృత అధికారి, ఆర్‌బిఎల్ బ్యాంక్ లిమిటెడ్